1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com

జిల్లాలో నేడు మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరుతారు. 9:30 గంటలకు చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో హెూటల్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి ఉదయం 11 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంనికి చేరుకొని పలు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. 11:30 గంటలకు ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తో కలిసి నల్లగొండ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై రివ్యూ సమావేశంలో పాల్గొంటారు. 12:30 గంటలకు జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లోని ఎంవిఆర్ స్కూల్ ను ప్రారంభిస్తారు. 1: 30 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.

కన్నతల్లి పాదాలు కడిగి సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు చిన్నం రమేష్ సంక్రాంతి పండుగ రోజున 75 ఏళ్ల వయసున్న తన తల్లి తులసమ్మ పాదాలు కడిగి తనదైన శైలిలో వేడుకలు జరుపుకున్నాడు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన చిన్నం కోటయ్య తులసమ్మ దంపతుల కుమారుడు చిన్నం రమేష్ ఆర్ఎంపి వైద్యుడుగా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పరిధిలోని కేశవ నగర్‌లో పనిచేస్తున్నాడు. ప్రతిఏటా సంక్రాంతి పండుగ రోజున తన తల్లి జన్మదిన వేడుకలు జరుపుకుంటానని తెలిపారు. నేటి తరం చిన్నారులకు తల్లిదండ్రుల విలువ తెలియజేసేందుకు గాను అందరి సమక్షంలో తన తల్లి పాదాలను కడిగి వేడుక చేశానని రమేష్ తెలిపారు. తన తండ్రి కోటయ్య 12 ఏళ్ల క్రితం మరణించాడని, వృద్ధాప్యంలో ఉన్న తన తల్లికి సంతోషం కలిగించేలా ఈ కార్యక్రమం చేపట్టానని రమేష్ తెలిపారు.

ఎంపీ టికెట్‌పై ఆశలు..!

బీఆర్ఎస్ నేతల లిస్ట్ పెద్దదే ! గుత్తా అమిత్‌కు చెక్ పెట్టేందుకేనా.. ?



నవతెలంగాణ-నల్గొండ టౌన్

నల్గొండ ఎంపీ టికెట్‌ను దక్కించుకునేందుకు బీఆర్ఎస్ నేతలు గురి పెట్టారు. ఇప్పటివరకు ఓ యువనేత పేరు మాత్రమే తెరపైకి రాగా తాజాగా చాలా మంది నాయకుల పేర్లు రేసులోకి వచ్చాయి. దీంతో టికెట్ ఎవరికి దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది.

నల్గొండ స్థానానికి పెరుగుతున్న డిమాండ్..

నల్గొండ లోక్ సభా స్థానికి బీఆర్ఎస్ లో డిమాండ్ పెరుగుతోంది. గత శాసన సభ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో టికెట్ ఆశించి భంగపడిన వారు, గత ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయిన వారు ఇపుడు నల్గొండ ఎంపీ అభ్యర్థులుగా అవకాశం కోసం అధినాయకత్వాన్ని కోరుతున్నారు. గత రెండు 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఈ సీటును దక్కించుక లేకపోయింది. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన పల్లా రాజేశ్వర్ రెడ్డి, 2019 ఎన్నికల్లో పోటీ చేసిన వేమిరెడ్డి నర్సింహారెడ్డి ఇద్దరూ ఓటమి పాలయ్యారు. ఈ సారి జరగనున్న ఎన్నికల్లో ఈ స్థానం నుంచి ఎంపీని గెలిపించుకోవాలన్న వ్యూహంలో బీఆర్ఎస్ ఉంది. ఈ మేరకు మాజీ ఎంపీ, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డికి టికెట్ పై హామీ ఇచ్చారన్న ప్రచారం జరుగుతోంది. కానీ, తామూ పోటీలో ఉంటామని, తమకే టికెట్ కేటాయించాలని మరికొందరు నాయకులు సైతం అధిష్టానికి విన్నవించారని సమాచారం.

గుత్తా అమిత్‌కు చెక్ పెట్టేందుకేనా..?

గత శాసన సభ ఎన్నికల సమయంలోనే శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి పోటీకి ఉత్సాహపడ్డారు. టికెట్ ఇస్తే మునుగోడు అసెంబ్లీ నియోజవకర్గం నుంచి పోటీ చేయాలని భావించారు. ఈ మేరకు అధినాయకత్వం వద్ద ప్రయత్నాలు కూడా చేశారు. ఈలోగా ప్రజల్లోకి వెళ్లేందుకు గడిచిన మూడేళ్లకు పైగా గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరపున వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. కరోనా సమయంలో అదే మాదిరిగా, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల స్వావలంభన కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. అయితే, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లాలో అందరు సిట్టింగులకు టికెట్లు ఇవ్వడంతో ఎక్కడా అవకాశం దక్కలేదు. ముందు నుంచీ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభావంలో ఉండే ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గం దేవరకొండలో ఈ సారి గుత్తా అమిత్ రెడ్డి బాధ్యతలు భుజాన వేసుకుని అభ్యర్థి రవీంద్రకుమార్ విజయం కోసం పనిచేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం కేసీఆర్ ను కూడా తన తండ్రి సుఖేందర్ రెడ్డితో కలిసి ఎర్రవల్లి వ్యవసాయం క్షేత్రంలో కలిసి వచ్చారు. ఆ సందర్భంలోనే నల్గొండ ఎంపీ టికెట్ వ్యవహారంపై జరిగిన చర్చలో హామీ లభించిందని చెబుతున్నారు. కానీ, ఈలోగా మరి కొందరు నాయకులు సైతం నల్గొండ ఎంపీ టికెట్ తమకు కావాలని అధిష్టానం వద్ద ప్రతిపాదనలు పెడుతున్నారని, ఇదంతా అమిత్ కు టికెట్ రాకుండా చెక్ పెట్టేందుకేనా అన్న చర్చ జరుగుతోంది.

పలువురి ప్రచారంలో పలువురి పేర్లు..

నల్గొండ లోక్ సభా నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎంపీగా వ్యవహించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి పరిచయాలే ఉన్నాయి. గతంలో టీడీపీ నుంచి, కాంగ్రెస్ నుంచి సుఖేందర్ రెడ్డి ఎంపీగా విజయాలు సాధించి ఉన్నారు. ఈకారణంగానే పార్టీలకతీతంగా అన్ని పార్టీల్లో ఉన్న పరిచయాలు అమిత్ కు ఉపయోపడతాయన్న అంచనా కూడా ఉంది. కానీ, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన వారిలో కొందరు నల్గొండ పార్లమెంటు సీటు నుంచి టికెట్ ఆశిస్తున్నట్లు చెబుతున్నారు. హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం ఎక్కువగా జరుగుతోంది. గతంలోనే నల్గొండ ఎంపీ టికెట్ కోసం, మనుగోడు ఉప ఎన్నికల సమయంలో ఆ టికెట్ కోసం ప్రయత్నాలు చేసిన కంచర్ల క్రిష్ణారెడ్డికి ఆలోచన ఉందంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో నల్గొండ నుంచి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పేరు కూడా ప్రచారంలోకి వచ్చింది. మరో వైపు పార్టీలో పోలిట్ బ్యూరో సభ్యునిగా పనిచేసిన అనుభవం ఉన్న సీనియర్ నాయకుడు డాక్టర్ చెరుకు సుధా కర్ పేరు కూడా వినిపిస్తోంది. సామాజిక సమీకరణాలను విశ్లేషించుకుంటున్న ఆ పార్టీ నాయకత్వం చెరుకు సుధాకర్ పేరును కూడా పరిశీలిస్తోందన్న సమాచారం పార్టీ వర్గాల నుంచి అందుతోంది. మొత్తంగా గుత్తా అమిత్ రెడ్డి పేరు మాత్రమే కాకుండా మరో మూడు పేర్లు తెరపైకి రావడం, త్వరలోనే నియోజకవర్గ సమీక్ష సమావేశం జరగనుండడంతో టికెట్ ఎవరికి దక్కుతుందన్న అంశంలో కొంత స్పష్టత అయితే వచ్చే వీలుందన్న అభిప్రాయాన్ని గులాబీ నాయకలు వ్యక్తం చేస్తున్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో చాలా రోజులుగా నిల్వ ఉన్న డ్రైనేజీ నీటిని ఖాళీ చేయించి, ప్రజలు అంటు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలోని భువనగిరి రోడ్ వెంబడి భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా నిల్వ ఉండి, దుర్వాసన వస్తున్న డ్రైనేజీ నీటిని వారు ఆ కాలనీ ప్రజలతో కలిసి మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి రోడ్ కు ఆర్ అండ్ బి డిపార్ట్ మెంట్ నిర్మించిన కల్వర్టుకు ప్రైవేటు వ్యక్తులు అడ్డంగా మట్టిపోయడం వల్ల డ్రైనేజీ నీరు నిలిచిపోయిందని అన్నారు. దుర్వాసనతో అనేక ఇబ్బందులు పడుతూ చిట్యాల మున్సిపల్ చైర్మన్, కమిషనర్, వార్డు కౌన్సిలర్‌ల దృష్టికి తీసుకుపోయినా సమస్య పరిష్కారం కాకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ సమస్య వెంటనే పరిష్కారం చేయకపోతే కాలనీ ప్రజలతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఐతరాజు యాదయ్య, జిట్ట రమేష్, అడ్వకేట్ మాదగాని వెంకటేష్, బీఎస్పీ జిల్లా నాయకులు గ్యార మారయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను,పాల రాకేష్,గోగికారి గణేష్, పిల్లి నగేష్, యాదయ్య పాల్గొన్నారు.

పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తెల్లవారుజామున పట్టణంలో వివిధ ప్రాంతాలను తిరుగుతూ పారిశుద్ధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చెత్తాచెదారం మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏరోజుకారోజు అన్ని వార్డులలో తిరుగుతూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. ఖాళీ ప్రదేశాలలో చెత్త మురికి నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ప్రధానంగా దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యని మెరుగుపరచాలని సూచించారు. విధుల పట్ల అధికారులు కార్మికులు నిర్లక్ష్యం వహించవద్దని పట్టణాన్ని సుందరవణంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్ శ్రీనివాసులు



నవతెలంగాణ-మర్రిగూడ

వాస్తవాలను వెలికి తీసి నిజాలను నిర్భయంగా రాసే విధానంలో నవ తెలంగాణ పత్రికది ప్రత్యేక శైలి అని తహశీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన నవ తెలంగాణ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పత్రికలనేవి వ్యక్తిగత విమర్శలకు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బషీర్ సిపిఐఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్యపత్రికా విలేకరులు ఏర్పుల శ్రీశైలం (నవ తెలంగాణ), రఘుమయ్య రమేష్, అంజి పాల్గొన్నారు.

బస్సు కారు ఢీ.. నలుగురికి గాయాలు



నవతెలంగాణ-నల్గొండటౌన్

కారు బస్సు ఎదురు ఎదురుగా ఢీకొని నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం కనగల్ మండలంలోని జి చెన్నారం సమీపంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే దేవరకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నల్లగొండ నుండి దేవరకొండకు వెళ తుండగా కనగల్ నుండి నల్లగొండకు వస్తున్న కారు ప్రమాదవశాత్తు రెండూ ఢీకొన్నాయి. ఈ సమయంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు బస్సులో ప్రయాణిస్తున్న ఒక మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. నలుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

నర్రా వేణుగోపాల్‌రెడ్డికి ఎంఎఫ్ హుస్సేన్ అవార్డు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

వట్టిమర్తికి చెందిన లఘు చిత్రదర్శకుడు యువ చిత్రకారుడు, చిత్రలేఖనోపాధ్యాయుడు నర్రా వేణుగోపాల్ రెడ్డి ప్రతిష్టాత్మక ఎం.ఎఫ్ హుస్సేన్ పురస్కారానికి ఎంపికయ్యారు. మహారాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ డ్రాయింగ్ లిటరసీ మిషన్ వారు, మహారాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ ఆర్ట్ కాంటెస్ట్-2024లో విశేష ప్రతిభను కనబరిచినందుకుగాను నర్రా వేణుగోపాల్ రెడ్డి ఈ అవార్డుకు ఎంపికైనట్లు కార్యక్రమ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. చిన్ననాటి నుండే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, దాని అనుబంధ రంగాలలో కృషి చేస్తూ సాగుతున్న నర్రాకు ఈ అవార్డు రావడం పట్ల ప్రముఖ సాహితీవేత్త డా. కూరెళ్ళ విఠలాచార్య, ప్రపంచ ఐక్య ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఎం.వి గోనా రెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శి డా. ఏనుగు నరసింహారెడ్డి, ప్రముఖ చిత్రకారుడు కూరెళ్ళ శ్రీనివాస్, తేజ విద్యాలయ వ్యవస్థాపకులు వి.సోమిరెడ్డి, జనభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-మర్రిగూడ

వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ మొదలైందని, మండలంలోని గ్రాడ్యుయేషన్ పూర్తయినవారు ఆన్లైన్ ద్వారా నైనా లేదా ఆఫ్ లైన్ ద్వారా నైనా డిగ్రీ మెమోతో పాటు ఓటర్ ఐడితో దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం తాసిల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. ఇప్పటి వరకు182 దరఖాస్తులు నమోదు అయ్యాయని, ఫిబ్రవరి 6 వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణాకేంద్రం ఆకస్మికతనిఖీ

నవతెలంగాణ-చండూరు

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ వారిచే 15 రోజుల ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రంలో భాగంగా ఆ సంస్థ డైరెక్టర్ రాజిరెడ్డి మంగళవారం శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవన నిర్మాణ కార్మికులు చేపడుతున్న ఇటుక కట్టుడు, ఆర్చి పునాది, దిమ్మెలు కట్టుబడిపై పరిశీలించి వారికి అవగాహన సూచనలు, సలహాలు చేశారు. మూడు బ్యాచ్ల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న కార్మికులు బయట చేసె పనిలో పాటించాలన్నారు. లేబర్ కార్డు ద్వారా శిక్షణ పొందడానికి అర్హులని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ సెంటర్ ఇన్చార్జి అప్రోచ్, ట్రైనర్ టి రాములు, కార్మికులు పాల్గొన్నారు.







రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

- ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చింతపల్లి

అర్ధరాత్రి మాల్‌లో బిర్యాని కోసం వెళ్లి, అంతలోనే అసువులు బాసిన వ్యక్తులు. చావులోని వీడని స్నేహబంధం కురంపల్లి గ్రామంలో విషాద ఛాయలు. గత ఐదు నెలల క్రితం ఇద్దరు దుర్మరణం, ఆ బాధ నుంచి, గ్రామస్తులు కోలుకోక ముందే మరో ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామానికి చెందిన దార్ల అరవింద్ (22), పోలోజు రాఘవేందర్(29), దార్ల ప్రభాకర్(ప్రభు)లు కురంపల్లి గ్రామం నుండి అర్ధరాత్రి దాదాపు 11:30 గంటల సమయంలో వ్యాగన్‌ఆర్ (ఏపీ 29 ఏవి 9791) కారులో సరదాకు వెళ్లి మాల్‌లో బిర్యాని తిందామని వెళ్లి తిని వస్తుండగా అతివేగంగా అజాగ్రత్తగా, కారు నడపడంతో పోలపల్లి రామ్ నగర్ సమీపంలో నాగార్జునసాగర్ హైదరాబాద్ రోడ్డుపై గట్టు పీర్ల గుట్ట సమీపంలో అతివేగంగా వచ్చి కారు బోల్తా పడింది. దీంతో కారులోని ముగ్గురు వ్యక్తులు కింద చల్లా చెదురై పడిపోయారు. ప్రభాకర్ స్పృహ రావడంతో తన ఫోన్ ద్వారా ఇంటిలో వారికి ఫోన్ చేయగా అరవింద్, రాఘవేందర్ తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని అప్పటికే ఇద్దరు చనిపోయినట్లు గుర్తించారు. మృతదేహాలను వేరుచేసి దార్ల ప్రభాకర్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఏఎస్ఐ చంద్రారెడ్డి తెలిపారు.

జయశంకర్ విగ్రహం ధ్వంసం హేయమైన చర్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

శేరిలింగంపల్లి ఆల్విన్ కాలనీలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని పగలగొట్టిన సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి సంఘటనలు జరగడం తెలంగాణ సమాజానికి దురదృష్టకరమన్నారు. జయశంకర్ సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ సమాజమంతా ఎంతగానో గౌరవించుకునే ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూనట్లు తెలిపారు.



చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చండూరు

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె ఆశయాల కోసం ఉద్యమించాలని, చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ సంఘం ఉద్యమించాలని, రజకుల కులదైవం నెర్మట గ్రామంలో నూతన శ్రీ మల్లికాంభ శివమాచి దేవుని నూతన క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితోఈ నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం చాల సంతోషకరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల చాకలి ఐలమ్మ రజక సంఘం అధ్యక్షుడు నాగిళ్ళ శంకర్, మురళి, భూతరాజు నరేష్, సంగెపు మల్లేష్, భూతరాజు రాఘవేంద్ర, రావుల శ్రీను, నల్పరాజు క్రాంతికుమార్, రావుల రమేష్, పాల్గొన్నారు.

దుకాణాలపై అధికారుల ఆకస్మిక తనిఖీ

- నవతెలంగాణ వార్తకు స్పందన
- నలుగురు వ్యాపారస్తులకు జరిమానా



నవతెలంగాణ-నల్గొండ టౌన్

జిల్లాలో తూకపు రాళ్లు, యంత్రాలపై జరుగు మోసాల పట్ల ఈనెల 11న నవతెలంగాణ దినపత్రిక ప్రచురించిన తూకాల్లో మోసం కథనానికి అధికారులు స్పందించి మంగళవారం జిల్లా కేంద్రంలో లీగల్ మెట్రాలజీ ఆధ్వర్యంలో వ్యాపారస్తులపై దాడులు నిర్వహించారు. పట్టణంలోని దేవరకొండ రోడ్డు, హైదరాబాద్ రోడ్డులలో చికెన్, మటన్,చేపల విక్రయ దారులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తూకంలో ఒక కిలో కు 50 గ్రాముల వరకు తక్కువ తూకం చేస్తున్న మా చికెన్ సెంటర్, ఫార్ములా చికెన్ సెంటర్, శివాజీ నగర్ లో లక్ష్మీ చికెన్ సెంటర్, దేవరకొండ రోడ్డు లోని చేపల వర్తకుడు సైదులు లపై కేసు నమోదు చేసి జరిమానా విధించారు. తూకంలో ఎలాంటి మోసాల పాల్పడిన ముద్ర వేయని, తాకపురాలను వినియోగించిన లీగల్ మెట్టాలజి చట్టరీత్యా కఠిన చర్య తీసుకుంటుందని హెచ్చరించారు. వినియోగదారులు తలక, కొలతల్ల మోసాలపై లీగల్ మెట్రాలజీ కార్యాలయంలో, లేదా 9440575081,9010651783, నెంబర్లను సంప్రదించి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ దాడుల్లో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి రామకృష్ణ, ఇన్స్పెక్టర్ వి శ్రీనివాస్, లైసెన్స్ హెూల్డర్స్ జలీల్ ఖాన్, సైదులు నాయక్, సైదులు పాల్గొన్నారు.

లక్పతి నాయక్ ట్రస్ట్ ద్వారా పేదలకు విద్య వైద్య సేవలు అందించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పానుగోతు లక్పతి నాయక్ ట్రస్టు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విద్యా, వైద్య సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, గెజిటెడ్ మాజీ ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ పానుగోతు లక్పతి నాయక్ పేరుమీద అతని తనయుడు పానుగోతు గోపీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్పతి నాయక్ ట్రస్ట్ టాలెంట్ టెస్ట్ విజేతలకు మెమొంటోలు సర్టిఫికెట్లు ప్రదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ హాజరై మాట్లాడారు. విద్యాభివృద్ధికి లక్పతి నాయక్ సేవలు చిరస్మరణీయమన్నారు.గురుకులాల రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్ మాట్లాడుతూ లక్పతి నాయక్ ట్రస్ట్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ లక్పతి నాయక్ నిరంతరం విద్యాభివృద్ధి కోసం కృషి చేశాడన్నారు. ట్రాకా రాష్ట్ర మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్య కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి లక్పతి నాయక్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేశాడన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దిరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, చత్రునాయక్‌లు ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంచేందుకు ఉత్తీర్ణత శాతం సాధించేందుకు లక్ పతి నాయక్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ అధ్యక్షత వహించగా లక్పతి నాయక్ సతీమణి పద్మ, పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్ రెడ్డి, పానుగోతు హనుమంతు నాయక్, హథిరాం నాయక్, హెచ్‌ఎం వెంకన్న నాయక్, గోపి నాయక్‌తో పాటు కృష్ణ కాంత్ నాయక్, తిరుపతి నాయక్, నాగు నాయక్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, గోపనబోయిన నాగమణి, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాస చారి, జిల్లా కార్యదర్శిలు మోర్తాల శ్రీనివాసరెడ్డి, కర్ర విజయలక్ష్మి, అడావత్ చిన్న వెంకన్న, సామ సైదులు, హరి, కే నాగయ్య, ట్రస్టు సభ్యులు అజయ్, విజయ్, జీవన్, డాకునాయక్ పాల్గొన్నారు.

ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీ పరిశ్రమ విస్తరణకు అనుమతులను ఇవ్వద్దని మంగళవారం చిట్యాల తాసిల్దార్ దశరథ నాయక్‌కు వెలిమినేడు మండల ప్రాదేశిక సభ్యులు దేవరపల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. 2006 సంవత్సరంలో ఆశీర్వాద్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ పేరుతో 32 ఎకరాలలో 295, 299 ,300 సర్వే నంబర్లలో ఏర్పాటు చేసిన ఈ కంపెనీ వల్ల చుట్టుపట్టు గ్రామాలైన వెలిమినేడు, పిట్టంపల్లి, బొంగొనిచెర్వు, పెరపల్లితో పాటు సుమారు 15 గ్రామాల ప్రజలకు అనేకమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలు అనేక రోగాలకు గురై మధ్యంతరంగా చనిపోతున్నారని, పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఇటీవల ఈ కంపెనీ పరిసర ప్రాంతాలలో పర్యావరణ కాలుష్యం 264 కు చేరిందని, మళ్ళీ కంపెనీ విస్తరణ పేరుతో ఈనెల 19న చేపట్టబోయే ప్రజాభిప్రాయ సేకరణ తక్షణమే నిలుపుదల చేయాలని తహసిల్దార్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు సింగిరెడ్డి జంగారెడ్డి, బండారు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి: డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-కట్టంగూర్

యువత క్రీడా పోటీలలో రాణించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా మండలంలోని చెరువుఅన్నారం గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు యువతలో ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని, నేటి యువత దుర్వ్యసనాల పాలు కాకుండా క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ప్రతిభ కనబరచాలని కోరారు. డివైఎఫ్ఐ యువత సమస్యల కోసం పోరాడడమే కాకుండా, స్నేహభావం పెంపొందించేందుకు క్రీడలతోపాటు సామాజిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం మాజీ జిల్లా కార్యదర్శి మాద శివశంకర్, జిల్లా సహాయ కార్యదర్శి గద్దపాటి సుధాకర్, కిరణ్, నాగరాజు, వంశీకృష్ణ, మల్లేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

బుధవారం | జనవరి 17, 2023 | www.navatelangana.com

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు అల్లి వెంకన్న మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



మండలపరిధిలోని దాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు అల్లి వెంకన్న(58) .ఇటీవల అయ్యప్ప దర్శనార్థం శబరిమలై వెళ్ళగా అక్కడ అనారోగ్యానికి గురై మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు.మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.అయ్యప్ప దర్శనానికి క్యూలైన్‌లో ఎక్కువ సేపు నిలబడడంతో సోమవారం అస్వస్థతకు గురయ్యారు.ఆలయ సెక్యూరిటీ హాస్పిటల్‌కు తరలించగా మంగళవారం తెల్లవారు జామున చికిత్స పొందుతూ మృతి చెందారు.మూడున్నరేండ్ల కింద వెంకన్న భార్య గ్రామ ఉపసర్పంచ్ మంగమ్మ మృతి చెందారు.వెంకన్న మృతదేహాన్ని దాచారానికి తీసుకొచ్చేందుకు బంధువులు కేరళకు బయల్దేరారు.

జేజేఆర్ యూత్ ఆధ్యర్యంలో ముగ్గులపోటీలు

నవతెలంగాణ-చివ్వెంల

జేజేఆర్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గులపోటీలను నిర్వహించారు.విజేతలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు జూల కంటి సుధాకర్‌రెడ్డి బహు మతులు అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మిర్యాల పార్వతమ్మ గోవిందరెడ్డి,రాజుతండా సర్పంచ్ దారావత్ బద్రునాయక్, ఉపసర్పంచ్ ఎర్పుల కళ్యాణి నగేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మేరిగ ఈదయ్య, గ్రామ వార్డు సభ్యులు, జె జె ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సంస్కృతీ,సంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు నిలయం

- ప్రముఖ పాఠ్యపుస్తకాల రచయిత, ఉపాధ్యాయురాలు సునంధ

నవతెలంగాణ-మోతె

తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు నిలయమని ప్రముఖ పాఠ్యపుస్తకాల రచయిత, ఉపాధ్యాయురాలు సునంధ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొని విజయం సాధించిన మహిళలకు ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగలలో సంక్రాంతి పండుగ ఒక్కటి అన్నారు.మహిళలు దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి అలాగే ముగ్గులపోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, నాయకురాలు జంపాల స్వరాజ్యం,వ్యవసాయ కార్మికసంఘం నాయకులు బోడ పట్ల హుస్సేన్, విద్యార్థి నాయకురాలు మట్టిపల్లి మానస పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చెస్,క్యారమ్‌బోర్డు పోటీలు

నవతెలంగాణ-చివ్వెంల

ఎస్ఎఫ్ఐ చివ్వెంల మండల కమిటీ ఆధ్వర్యంలో మున్యానాయక్‌తండాలో సంక్రాంతి సందర్భంగా చెస్, క్యారం బోర్డ్ పోటీలను నిర్వహించారు. పోటీలలో యువత ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు. గెలు పొందిన విద్యార్థులకు ప్రోత్సా హక బహుమతులను ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముఖ్యంగా క్రీడల్లో కూడా రాణించా లన్నారు. ప్రభుత్వాలు క్రీడా కారులను ప్రోత్సహించాలన్నారు. క్రీడల పట్ల ఆసక్తిగల విద్యార్థులు, యువతకు ఆ రంగంలో రాణించటానికి అన్ని వసతులను ప్రభుత్వాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతంలో మట్టిలో మాణిక్యాలు కబడ్డీ, క్రికెట్,చెస్,క్యారమ్స్, షటిల్,బ్యాడ్మింటన్ పోటీల్లో రాణిస్తున్నారన్నారు.వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలనానరు.యువతలో ఉన్న సృజనాత్మశక్తిని వెలికితీయటానికి సంక్రాంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు రకాల ఇండోర్,అవుట్‌డోరు గేమ్స్‌ను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు గిరి, రాము, నాగప్రసాద్, అనిల్, సుమన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ్‌సాగర్ జలాలకు పూజలు



నవతెలంగాణ-మోతె

శ్రీరామ్‌సాగర్‌జలాలు గత పాలకుల కంటే మెరుగ్గా మండలానికి ప్రవేశించటంతో కాంగ్రెస్ మండల కమిటీఆధ్వర్యంలో మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు పక్కన ఉన్న శ్రీరాంసాగర్ జలాలకు మంగళవారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండలఅధ్యక్షులు కీసర సంతోషిరెడ్డి,ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వారం రోజులుగా ఆత్మకూరుఎస్, ఏనుబాముల వద్ద పడ్డ కృషి ఫలితంగా జలాలు వస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు.గత పాలకుల కంటే ఇప్పుడు నీటి ప్రభావం అధికమైందన్నారు.కోదాడ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఉత్తమపద్మావతి గెలవడం గతంలో ఆమె ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉత్తంకుమార్‌రెడ్డి నీటి శాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టంగా భావించవచ్చున్నారు.మండలంలోని అన్నిగ్రామాలకు శ్రీరాంసాగర్ జలాలు వచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మోతే మండలం తో పాటు నడిగూడెం, మునగాల మండలాలకు ఉత్తం పద్మావతి రైతులకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు జి.గోపాల్,బానోతు చంద్రానాయక్, నందిగామ కృష్ణారెడ్డి,ఎస్ మల్లారెడ్డి ,గాయం వెంకట్‌రెడ్డి,వేట సైదులు, కోల లింగయ్య, మండవ శ్రీను,తాటికొండ సంతోష్, కోలఉపేందర్, కారింగుల సైదులు పాల్గొన్నారు.



నిజాన్ని నిర్భయంగా రాసేది నవతెలంగాణ దినపత్రిక

నవతెలంగాణ-మోతె

నిజాన్ని నిర్భయంగా వ్రాసే దే నవతెలంగాణ పత్రిక అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో నవతెలంగాణ -2024 క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు.రైతుకూలీలు సబ్బండవర్గాల సమస్యలను వెలికితీస్తూ అధికారుల దృష్టికి ఆ పత్రిక తీసుకొస్తుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల కోఆర్డినేటర్ జి.గోపాల్, రైతుసంఘం నాయకులు బానోతు చంద్రనాయక్,నందిగామ కృష్ణారెడ్డి, వేటసైదులు, కోల లింగయ్య మండవశ్రీను,బొడ్డు వెంకన్న, గాయం వెంకట్‌రెడ్డి,బొర్ర మధుసూదన్, కారింగుల రవి, కొమరగిరి ఉపేందర్ పాల్గొన్నారు.



హైకోర్టు అడ్వకేట్ జనరల్‌తో సమావేశం ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ మాదిగల చిరకాలవాంఛ,ఎన్నో సంవత్స రాల నుండి దళితులలో జనాభా ప్రాతిపాదికన ఏబీసీడీ వర్గీకరణపై జరుగుతున్న పోరాటం నేపథ్యంలో ఈ నెల 17 వ తేదీన సుప్రీంకోర్టులో వాదనలు ఉన్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం రెండు రోజుల కింద హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సీనియర్ కౌన్సిల్ న్యాయవాదిని ఏర్పాటు చేయడం గురించి రాష్ట్ర వైద్య ఆరోగ్య,సైన్స్,టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ నేతృత్వంలో హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డితో సమావేశమైన తుంగతుర్తి సాధన సభ్యులు మందుల సామేలు ఈ సందర్భంగా మొదటి నుండి దళిత వర్గంలో జనాభా ప్రాతిపాదికన వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని,పార్టీ మ్యానిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరచడం జరిగిందని,ముఖ్యమంత్రి ఆదేశాను సారం సుప్రీం కోర్టులో వాదనలు వినిపించడం జరుగుతుందని, సుప్రీంకోర్టు పైన తమకు పూర్తిగా నమ్మకం ఉందని దళిత వర్గంలోని మాదిగలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆశభావం వ్యక్తం చేశారు.



మాజీ మంత్రి ఆర్డీఆర్‌ను కలిసిన కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్‌లను మండల అధ్యక్షుడు ఎలిసోజు నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన వెంట రాజీవ్ ఉన్నారు.

తాటికొండ రామనర్సింహారెడ్డి 100వ జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ తాటికొండ రామనర్సింహారెడ్డి 100వ జయంతిని మంగళవారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రధానకూడలిలో ఏర్పాటుచేసిన రామ నర్సింహారెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొనతం చిన్నవెంకటరెడ్డి,కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్, రణపంగ నాగయ్య, భరత్, మత్స్య సొసైటీ చైర్మెన్ యామిని వీరయ్య, నాయకులు కొణతం సత్యనారాయణ రెడ్డి, చల్లా శ్రీలతరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, పిడమర్తి రాజు,కొనతం సీతారాంరెడ్డి, మాల్యాద్రి, తాళ్ల సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నలబోలు నర్సిరెడ్డి, చంద్రయ్య, మచ్చ శ్రీను, ఆకారపు వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకటయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, వెంకన్న, పాండునాయక్, లక్ష్మారెడ్డి , హెచ్ఎం బట్టు మధు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తి అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-పాలకవీడు



మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామంలో అనుమానాస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఎడ్ల పాండు(59) అనే వ్యక్తి గ్రామంలోని డ్రైనేజీ కాలువలో అనుమానాస్పదంగా చనిపోయి ఉండడాన్ని గ్రామస్తులు మంగళవారం ఉదయం గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. అతని తలకు గాయమై ఉన్నదని, ముందు రాత్రి అక్కడే ఉన్న బస్సు షెల్టర్‌లో ఉండిపోయాడని స్థానికుల నుంచి సమాచారం లభించగా పరిశీలించామని ఎస్ఐ తెలిపారు. కొంతకాలం క్రితం ఆయన భార్య శాంతమ్మ మృతి చెందింది. కుమారుడు ఎడ్ల పవన్, కూతురు సప్పిటి స్వరూప పెళ్లిళ్ల కావడంతో వారు నేరేడుచర్లలో ఉంటున్నారు. మృతుని కుమార్తె సప్పిటి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండవచ్చునని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని హుజూర్ నగర్ సిఐ రామలింగారెడ్డి పరిశీలించారు.



నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి కాకి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాంతం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కాకి లక్ష్మారెడ్డి అని పలువురు నాయకులు అన్నారు. సోమవారం కాకి లక్ష్మారెడ్డి స్వ గ్రామమైన అమర్ నగర్‌లో ఆయన కుమారుల ఆధ్వర్యంలో 5వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించాడన్నారు. వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలని ఉద్దేశంతో అటువంటి వారి కుటుంబాలకు 50 వేల రూపాయలు తమ కుటుంబం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంగా ఇస్తున్నట్లు లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు శ్రీకాకుళం సాయిధ రైతాంగ ఉద్యమం అమరురాలు కామ్రేడ్ పంచాయతీ నిర్మల పంచాయతీ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులైన కొండలు, నాగమణికి ఆముదాల వలసలో 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు కాకి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు కాకి అజయ్ కుమార్,పుప్పాలకృష్ణమూర్తి,మేకల నాగేశ్వర్‌రావు, పరాబ్‌కుమార్, భాస్కర్,వనజ కళావతి, లలిత, సుజాత, కంబాల శ్రీనివాస్ యడ్ల విజయ్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపుల నిర్వహణ

- దేవాలయ కమిటీ మాజీ చైర్మెన్ బైరబోయిన సైదులు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపులు నిర్వహిస్తున్నారని దేవాలయ కమిటీ మాజీ చైర్మెన్ బైరబోయిన సైదులు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. చారితత్మాకమైన దేవాలయం ఉన్నప్పటికీ ఇలాంటి మద్యం దుకాణాలు ఆలయ సమీపంలో ఏర్పాటు చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీయట మేనన్నారు. దేవాలయానికి దగ్గరగా వైన్‌షాపు ఏర్పాటు చేయడంతో మద్యం ప్రియులు దేవాలయ సమీపంలోనే మద్యం తాగుతూ తాగి సీసాలు పడవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఇట్టి దుకాణాలను తరలించాలని లేకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తూ నిబంధన విరుద్ధంగా అధిక రేట్లకు విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దుకాణం ఒక్కటైనప్పటికీ కౌంటర్లను ఎక్కువ ఏర్పాటు చేసి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు.ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నెలనెలా మామూళ్ల మత్తులో పడి వైన్ షాప్ యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.

‘అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి కేటాయించాలి’

నవతెలంగాణ-తుంగతుర్తి

2004 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమం కోసం,2014 నుండి 2023 డిసెంబర్ 3న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేవరకు,కాంగ్రెస్ కోసం పార్టీ గొంతుకగా పనిచేసిన అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని



యువజన కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు చింతకుంట్ల రంజిత్ అన్నారు.ఈ మేరకు మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకులు,చివరి క్షణంలో పార్టీ టికెట్ ఇవ్వకపోయినా పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేసి పార్టీ పట్ల తన నిబద్ధతను చూపించిన నాయకుడు దయాకర్ అన్నారు.2004 నుండి తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కోదండరాంతో కలిసి జేఏసీ ద్వారా ప్రతి గ్రామాన్ని తిరిగి ఉద్యమ ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకువెళ్లిన నాయకుడు,ఉన్నత విద్యావంతుడు,కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ అయిన అద్దంకి దయాకర్‌కు తదుపరి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోతరాజు సురేష్,పోలెపాక సుదర్శన్, కాసర్ల వెంకటేష్,బాలే బాచి,కొమ్మురబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సందడి

నవతెలంగాణ-కోదాడరూరల్

బాల ఉగ్ర నరసింహ స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్రవరం గ్రామం ప్రాచీన దేవాలయం విశిష్టతతో రాష్ట్రంలో మంచి పేరు గాంచింది అన్నారు. ఆలయానికి ప్రజల



నుండి వస్తున్న ఆదరణవిని ఆలయాన్ని సందర్శించేందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. స్వామి వారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు కాగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మాజీ సర్పంచ్ భాషా బోయిన భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తారక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కె లతీఫ్, రావుల వెంకటేశ్వర్లు, జవ్వాజి నాగేశ్వరరావు, వల్లేపు వీరబాబు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

- కేసు నమోదు

నవతెలంగాణ-నాగారం



నాగారం మండలపరిధిలోని వర్ధమానుకోట బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సైదులుగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నట్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ల పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ పనుల, గృహనిర్మాణల నిమిత్తం ఇసుక కావలసినవారు తప్పనిసరిగా తహసీల్దార్ వద్ద పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట కానిస్టేబుల్స్ చైతన్య, విజయ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com

నర్సింహ కుటుంబసభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ నకిరేకంటి నర్సింహ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం గ్రామానికి వెళ్లి నర్సింహ భౌతికకాయంపై పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ నకిరేకంటి స్వప్న రవీందర్, నాయకులు తాటిపాముల శేఖర్‌గౌడ్, ఎడ్ల సురేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని మాందాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం సోలిపురం శ్రీకాంత్ రెడ్డి సౌజన్యంతో ముగ్గుల పోటీ నిర్వహించారు. ప్రథమ బహుమతి పొందిన పల్సం బిందుకు రూ.10016 నగదు, ద్వితీయ బహుమతి కుసంగి పారిజాతకు రూ. 5016 నగదు, తృతీయ బహుమతి కుసంగి ప్రణయకు రూ. 2500 నగదును అందజేశారు. అనంతరం సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి సతీమణి రేష్మిత రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోలిపురం సాగర్‌రెడ్డి, సోలిపురం ఉపేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుసంగి రాములు, బోయపల్లి యాదిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫాస్టాగ్ కేవైసీకి మరింత కొత్త పుంతలు

- పాత విధానానికి ఇంకా15 రోజులే గడువు
- లేకపోతే డీ యాక్టివేట్ అవుతుందని సోషల్ మీడియాలో ప్రకటనలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

వాహనదారులకు ఫాస్ట్ ట్రాక్ డి ఆక్టివేట్ కాకుండా ఉండేందుకు వినియోగదారుల వివరాలను ముందుగానే అప్డేట్ చేయాలని, నేషనల్ అథారిటీ హైవే ఆఫ్ ఇండియా యోచిస్తుంది. ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్‌కు కేవైసీ, రేషన్ కార్డుకు కేవైసీ, బ్యాంక్ అకౌంట్‌కు కేవైసీ, పాన్ కార్డుకు కూడా కేవైసీ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సర్వీసులకు ఇప్పటి వరకు కేవైసీ చేయించుకోవాలని ఆయా సంస్థలు ప్రకటించాయి. వాటిని పూర్తి చేసేందుకు లైన్లలో నిలబడడం, తిప్పలు పడటం ఇప్పటి వరకు వినియోగదారులు క్యూ లైన్లు కడుతూనే ఉన్నారు. ఇక ఇప్పుడు ఫాస్టాగ్ కు కూడా వినియోగదారులు ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి ఉంటుదని, ఫాస్టాగ్ డీయాక్టివేట్ కాకుండా ఉండేందుకు వినియోగదారులు వివరాలను అప్డేట్ చేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) తెలియజేస్తుంది. జిల్లాలోని బీబీనగర్ టోల్‌ప్లాజా వద్ద వాహనాల సంఖ్య బాగా పెరిగిపోయింది. పండగలు వస్తే వాహనాల రద్దీ నాలుగు ఇంతలా అవుతుంది. జాతీయ రహదారి గత నాలుగు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు టోల్ ప్లాజాల వద్ద వాహనాల రాకపోకలతో జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. 2024 జనవరి 31 తర్వాత అసంపూర్తిగా ఉన్న కేవైసీ ఉన్న ఫాస్టాగ్ లను డీయాక్టివేట్ చేస్తామని హెచ్చరిచడము తో పాటు,ఈ మేరకు ఆ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడానికి, టోల్ ప్లాజాల వద్ద అంతరాయం లేకుండా సేవలు పునరావృతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తు వాహనదారులకు సేవలు మరింత విస్తృతంగా అందించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు సోషల్ మీడియా ద్వారా హైవే అథారిటీ పేర్కొంది. పలు వాహనాలకు ఒకే ఫాస్టాగ్ వాడకాన్ని తగ్గించడం, ఒకే వాహనానికి పలు ఫాస్టాగ్‌లను తొలగించడమే లక్ష్యంగా ఎన్ హెచ్‌ఏఐ 'వన్ వెహికల్, వన్ ఫాస్టాగ్' కింద ఈ నిర్ణయాన్ని అమలు చేస్తోంది. అలాగే ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం కేవైసీని పూర్తి చేయాలని వినియోగదారులను కోరింది. ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసుకోవాలంటే వినియోగదారులు తమ ఫాస్టాగ్ కేవైసీ పూర్తయ్యేలా చూసుకోవాలని ప్రకటనలో పేర్కొంది. ఫాస్టాగ్ వినియోగదారులు 'వన్ వెహికల్, వన్ ఫాస్టాగ్'కు కట్టుబడి ఉండాలని, గతంలో జారీ చేసిన అన్ని ఫాస్టాగ్‌లను ఆయా బ్యాంకుల ద్వారా తొలగించాలని తెలిపింది. 2024 జనవరి 31 తర్వాత పాత ఫాస్టాగ్ లు డీయాక్టివేట్ అవుతాయని, కాబట్టి కొత్త ఖాతా మాత్రమే యాక్టివ్ గా ఉంటుందని పేర్కొంది. కొందరు వాహనదారులు ఫాస్టాగ్ లను ఉద్దేశపూర్వకంగా వాహనం విండ్ స్క్రీన్‌పై బిగించడం లేదని, దీని వల్ల టోల్‌ప్లాజాల వద్ద అనవసరమైన జాప్యం జరుగుతోందని, ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని ఎన్ హెచ్‌ఏఐ తెలిపింది. ఫలితంగా ఇతర వాహనదారులకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొంది. ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించింది. కాగా.. ఫాస్టాగ్ కేవైసీ చేసే విషయంలో మరింత సహాయం కోసం, సందేహాల నివృత్తి కోసం వినియోగదారులు సమీప టోల్ ప్లాజాలు, లేదా ఫాస్టాగ్ జారీ చేసిన బ్యాంకుల టోల్ ఫ్రీ కస్టమర్ కేర్ నెంబర్లను సంప్రదించాలని ఎన్‌హెచ్‌ఏఐ సూచించింది. నేషనల్ హైవే అథారిటీ సూచనలను పరిగణంలోకి తీసుకొని, వాహనదారులు మరింత విస్తృత సేవలు సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు తెలియజేస్తున్నారు.

నకిరేకంటి నర్సింహకు నివాళులు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామంలో సీపీఐ(ఎం) సానుభూతిపరుడు నకిరేకంటి నర్సింహఅనారోగ్యంతో మృతి మృతి చెందడంతో మంగళవారం ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మృతుని భౌతికకాయంపై ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి నర్సింహ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, మాజీ సర్పంచ్ కూరేళ్ళ నర్సింహచారి, ఎంపీటీసీ ఎర్రోళ్ళ లక్ష్మమ్మ నరసింహ, గొరిగె సోములు, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, ఎర్రోళ్ళ నర్సింహ, కర్రె బాలయ్య, ఆవనగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

మాయావతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో సోమవారం న్యూశాంతి నగర్‌లో బీఎస్పీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి మొరిగాడి శ్రీశైలంగౌడ్ అధ్యక్షతన మాయావతి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సారయ్య, కనకమ్మ, పోచమ్మ, ఈసక్, అబ్రహం, యాదగిరి, కే. కళమ్మ, తదితరులు పాల్గొన్నారు..

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ప్రభుత్వాసపత్రి ఆవరణలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమయ్యింది. ఆస్పత్రి ఆవరణలో ఉన్న సిమెంట్ బెంచ్‌పై పడుకొని అలాగే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆ మృతదేహం కుడికాలుకు ఆసుపత్రి కట్టుకట్టి ఉంది. వయస్సు సుమారుగా 50 ఏండ్లు ఉండొచ్చు. ఆచూకీ తెలిసినట్లయితే వెంటనే రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో గానీ,ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌ను గాని సంప్రదించాలని స్థానిక పోలీసులు సూచించారు.

నివాళులర్పించిన మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ-రామన్నపేట



నకిరేకంటి నర్సింహ భౌతికకాయాన్ని బీఎస్పీ నకిరేకల్ నియో జకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని మంగళవారం సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొ న్నారు. నివాళులర్పించిన వారిలో నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, మండల ఉపాధక్షులు గునిరాజు, గిరి, గ్రామ, బీఎస్పీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

గ్రామీణ స్థాయి క్రీడలకు గుర్తింపు లేదు

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

నూతన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలకు గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ క్రీడలకు గుర్తింపు లేదని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్ అన్నారు. సోమవారం హన్మపురం గ్రామంలో చిన్నారులకు గాలిపటం పంపిణీ కార్యమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు గ్రామీణ స్థాయిలో ఉన్న యువతను వారి క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే తగిన గుణపాఠం చెప్పారని నూతన ప్రభుత్వం అయినా గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించి గ్రామాలలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడాకారులను ప్రోత్సహించి వారికి తగిన ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నుండి ప్రోత్సాహం గ్రామీణ స్థాయి క్రీడలకు అధికంగా ఉండాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేకమంది క్రీడా కారులు మట్టిలో మాణిక్యాల లాగా ఉన్నారన్నారు. వారిని పాలక ప్రభుత్వాలు పట్టించు కోకపోవడం వల్ల వారి నైపుణ్యం కనుమరుగయ్యే గ్రామీణ స్థాయి క్రీడలకు ప్రాధాన్యత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దయ్యాల మల్లేష్, తోటకూర గణేష్, మోటే శివ శంకర్, ముద్దం నాగరాజు, దయ్యాల ప్రమోద్, యశ్వంత్, రాకేష్, భాను, చిన్నారులు పాల్గొన్నారు.



పుట్టపాకకు ఫ్రీజర్ బాక్స్ బహూకరణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామానికి స్థానిక మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్టు సౌజన్యంతో నల్లగొండ ఐకాస లయన్స్ క్లబ్ వారు ఫ్రీజర్ బాక్స్ (శవపేటిక) అందజేశారు. మంగళవారం పుట్టపాక అమరవీరుల భవనం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ తీగల్ మోహన్ రావు చేతుల మీదుగా ఫ్రీజర్ బాక్స్ ను ట్రస్ట్ చైర్మెన్ ఎంపీటీసీ సభ్యులు మర్రి వసంతనర్సిరెడ్డికి అప్పగించారు. ఈ సందర్భంగా తీగల మోహన్ రావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాశ్వత సేవా ప్రాజెక్టుల కింద కంటి ఆస్పత్రుల నిర్వహణ, వైద్య సేవలు, ఫ్రీజర్ బాక్సుల బహూకరణ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. పుట్టపాకలో ఎంఎస్ఆర్ సంస్థ ముందుకు రావడంతో లయన్స్ క్లబ్ ఐకాన్ వారూ శాశ్వత ప్రాజెక్టులో భాగంగా ఫ్రీజర్ బాక్స్‌ను అందుబాటులోకి తేవడం సంతోషమన్నారు. రానున్న కాలంలో మరిన్ని సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్సీఎఫ్ కోఆర్డినేటర్ కోడె సతీష్‌కుమార్, జీఎస్టీ కోఆర్డినేటర్ జెల్లా దశరథ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా లయన్స్ సేవలు ఉండడం అభినందనీయమన్నారు. ఫ్రీజర్ బాక్స్ సేవలను నామమాత్ర రుసుముతో పుట్టపాక గ్రామస్తులకు అందుబాటులో తేవడం అభినందనీయం అన్నారు. లయన్స్ ఐకాన్ క్లబ్ అధ్యక్షులు గోపగోని యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐకన్ క్లబ్ సెక్రెటరీ రొక్కం నీలంరెడ్డి, ట్రస్ట్ చైర్మెన్‌మర్రి వసంత,లయన్స్ ప్రతినిధులు మర్రి మహేందర్‌రెడ్డి, విజయమోహన్,బొమ్ము శేఖర్ గ్రామ పెద్దలు దొంతగాని పెద్దులు, అయితరాజు గాలయ్య,పిట్ట రాములు, పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలను ప్రారంభించిన వైస్‌ఎంపీపీ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మం డలం నీర్నెముల గ్రామంలో సంక్రాంతి పండగను పురస్క రించు కొని నోముల ఇస్తారి జ్ఞాప కార్థం గ్రామ 6వ వార్డు సభ్యులు నోముల ధనమ్మ యాదగిరి సహ కారంతో నిర్వహిస్తున్న గ్రామీణ స్థాయి క్రీడోత్సవాలలో భాగంగా మంగళవారం వాలీబాల్ పోటీలను వారి కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులతో కలిసి మండల వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడలు యువతలో మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి క్రీడలు దోహదపడు తాయని, ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన శిక్షణలు ఇచ్చి, బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్లమల్ల గోవర్ధన్, సుర్వి సతీష్, గ్రామయు వకులు చిప్పలపల్లి రామచంద్రం, సుర్వి రమేష్, ఆవుల శ్రీధర్, జెట్టి శివ ప్రసాద్, సుర్వి శివ, నోముల తరుణ్, గణేష్,బత్తిని ఉపేందర్, ఆవుల మల్లేష్, దాసరి శ్రవణ్, నాగటి మహేష్, చినపాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శ్రీ చాముండేశ్వర సం తోషిమాత దేవాల యంలో కృష్ణాష్టమి సంద ర్భంగా చిన్నా రులు కృష్ణుని వేషధా రణలో అలరించారు. జన్మాష్టమి వేడుకలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ములకల రఘు, చిన్నారులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ గోదాదేవి రంగనాయక కల్యాణం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శ్రీలక్ష్మీగోదాసమేత రంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములు పురస్కరించుకొని నెల రోజుల నుండి గోదాష్టోత్తర శతనామావళి, వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన గోదాదేవి లక్ష్మీదేవి సహిత రంగనాయకపూజలు ఆలయ అర్చకులు మోటుపల్లి పవన్‌కుమార్ ఆచార్యులు శుక్ల యజుర్వేదం ఆధ్వర్యంలో నెల రోజులపాటు ప్రతిరోజు గోదాష్టత, శతనామార్చత, తిరుప్పావై, అనుసంధానం ఆరగింపు ఉత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు మంగళగిరి శేషగిరి, వరదరాజులు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం, లక్ష్య పుష్పార్చన, తులసీమాలలతో అలంకరణ, గాజుల పూజ, అమ్మవారికి గాజులతో అలంకరణ, దీపోత్సవం, మంగళహారతుల పాశురం, సామర్థుల శ్రీగోదారంగనాయకులకు అభిషేకం, కూడారై స్వామివారికి అమ్మవారికి పాయసం నివేదన చేశారు. ఆదివారం రాత్రి శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రముఖులు, భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణమహోత్సవంలో పలువురు జంటలు కూర్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మెన్ మోర్తాల గోపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు సేవలందించారు. అనంతరం నృత్యకారులచే నృత్యం ప్రదర్శన నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి రూ.50వేల పైచిలుకు నుండి, రూ.వెయ్యి, రూ.500 వరకు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆలేరు పట్టణపురా ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్రాంతి కనుమ పండుగ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో, పట్టణంలో సంక్రాంతి కనుమ పండుగ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో ప్రజలు నిర్వహిం చారు. ఇల్ల ముందు రంగులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి, వాకిళ్లను ముగ్గులతో ముస్తాబు చేశారు. పట్టణంలోని సంతోషిమాత దేవాలయం ముందు భోగి మంటలు వేసి దాని చుట్టూ ఆడుతూ పాడుతూ మహిళలు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. యువకులు వీధులలో బాణాసంచా పేల్చారు. హరిదాసులు బసవన్నలని ఆడించారు. యువత మాంజాలతో పతంగులను ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి పతంగులు ఎగురవేశారు. మహిళలు ఇళ్లలో పిండి వంటలు చేస్తూ బిజీ బిజీగా గడిపారు. ఆలేరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ నగేష్, బూడిద భిక్షమయ్య,టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలో కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో మాజీ కేంద్రం మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి జమిరోద్దిన్, మాజీ సర్పంచ్ అకవరపు మధుబాబు, గొదాసు పృధ్వీరాజ్, ఎండి అక్రం మొహమ్మద్ బషీర్ దౌల, ఎండి నాసర్, కూనూరు కృష్ణగౌడ్, ఎర్ర శేఖర్, కేశవదాసు వెంకటేష్, బర్ల స్వామి, లవణం సాయి, మెటే క్రాంతి, నోముల ప్రవీణ్, ఎటేల్లి పరమేష్, చెరుకు మహేష్, అజార్, రిజ్వాన్, గురుకు శివ, వీరమల్ల శ్రీనివాస్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-అడ్డగూడూర్



మండల కేంద్రంలోని పభుత్వ పాఠశాలలో చదివిన 2006-2007 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు మంగళవారం స్థానిక జెడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను పలుకరిస్తూ గత జ్ఞాప కాలను గుర్తు చేస్తూ ఘనంగా శాలువా లతో సన్మానించారు. ఒకరి కొకరు పూర్వపు జ్ఞాపకాలను గుర్తు చేసుకు ంటూ పలకరిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డ్ గ్రహీత మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులోగల విగ్రహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. జైపాల్‌రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్: ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డ్ గ్రహీత,మాజీ మంత్రివర్యులు జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులోగల వారి విగ్రహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని పారుపల్లి గ్రామంలో భూపతి మీనమ్మ, బొమ్మగాని రాజయ్యలు ఇటీవల అనారోగ్యంతో మరణిం చింది. వారి కుటుంబాలకు కాంగ్రెస్‌కు చెందిన ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ రాపోలు లక్ష్మారెడ్డి వారి కుటుంబానికి మంగళవారం 50కిలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మోటే బాల మల్లేశం, పాలచైర్మెన్ కాలే నర్సింహులు, కిసాన్ సెల్ కార్యదర్శి జూకంటి వీరయ్య, ఎస్సీ సెల్ కార్యదర్శి భూపతి యాదగిరి, సీతాల వీరయ్య, మోత్కుపల్లి కళ్యాణ్, బొమ్మగాని నరసింహులు, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని కుటుంబసభ్యులకు అప్పగింత

నవతెలంగాణ-ఆలేరుటౌను



మతిస్థిమితం కోల్పోయి వ్యవసాయ పొలంలో నిస్సాయ స్థితిలో ఉన్న వ్యక్తిని గుర్తించి, ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బండి శ్రీను 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. ఆలేరు ఎస్సై జి.వెంకటశ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా, వినుకొండ మండలానికి చెందిన జక్కంపూడి రామారావు ద్వితీయ కుమారుడు ఇతని పేరు కూడా రామారావు ఐదేండ్లుగా మతిస్థిమితం కోల్పోయి పలుమార్లు గుర్తుతెలియని ప్రదేశాలకు నడుచుకుంటూ వెళ్లేవాడు. గతంలో పలువురు గుర్తించి కుటుంబ సభ్యులకు చేరవేసిన మళ్లీ గత నెల రోజుల క్రితం ఇంటి నుంచి బయలుదేరి నల్గొండ భువనగిరి మీదుగా ఆలేరు మండలం టంగుటూరు బండి శీను వ్యవసాయ క్షేత్రంలో నిస్సహాయ స్థితిలోపడి ఉన్నాడు. ఇది గుర్తించిన శ్రీను అతనికి స్నానం చేయించి బట్టలు వేయించి ఆలేరు పట్టణానికి చెందిన బందెల సుభాష్, ఎండి.బాబా సహకారంతో పోలీసులకు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి ఆలేరు ఎస్సై వెంకట శ్రీను ఆధ్వర్యంలో మతిస్థిమితం లేని వ్యక్తి అన్న జక్కంపూడి రాంప్రసాద్‌కు అప్పగించారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గొలను కొండ కుమ్మరికుంట మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘ టనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై జి. వెంకటశ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. గొలనుకొండ గ్రామానికి చెందిన సీసా మహేష్ వయస్సు 35 సంవత్సరాలు వృత్తికూలి తన ప్యాషన్‌ప్రో బైక్ టిఎస్ 05ఇ హెచ్ 5433, గొలనుకొండ కుమ్మరికుంట మలుపు వద్ద నుండి వెళుతుండగా, పల్సర్ బైక్ బీఆర్ నెంబర్ టీఎస్ 27 ఎఫ్ 6084 ఎల్లల నరేష్ ,జనగామ జిల్లా లింగాల గణపురం మండలం కుందారం గ్రామం వాహనం డ్రైవరు నిర్లక్ష్యంగ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న బైక్ కు ఢీకొట్టగా, ప్యాషన్ ప్రో బైక్ వ్యక్తి మహేష్ అక్కడికక్క డే మృతి చెందాడు. మృతుని తండ్రి భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మృతునికి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మైలార్‌గూడెం మంగళవారం, అనంతుల చెన్నారెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. వారి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలనాయకులు బండి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాదూరి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

వసంత మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం యం. మల్లెపల్లి గ్రామానికి చెందిన (మనం) పేపర్ విలేకర్ ప్రవీణ్ తల్లి



వైద్యుల వసంత మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఆమె కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ ఉన్నారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ : సీఐ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలో నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరుగుతున్న వాహనాలను స్వాధీనం చేసుకున్నామని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ పి. రాఘవేందర్ మంగళవారం తెలిపారు. పట్టణంలో వాహనాల తనిఖీలో ఏడు ద్విచక్ర వాహనాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరిగితే కఠిన చర్యలు తప్పవని, నెంబర్ ఉండి పెట్టని వారు వెంటనే పెట్టాలని, లేని వారు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకుని రోడ్డు మీదికి రావాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

భూసేకరణ, పునరావాస పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో డిండి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన రిజర్వాయర్ల భూసేకరణ, పునరావాస కేంద్రాల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె శ్రీనివాస్‌తో కలిసి రెవెన్యూ, భూసేకరణ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోడిండి ఎత్తి పోతల పథకం కింద చేపట్టిన సింగ రాజు పల్లి,చింతపల్లి, డిండి మెయిన్‌కెనాల్, కిష్టరాయినిపల్లి, శివన్నగూడెం, గొట్టిముక్కల రిజర్వాయర్ల భూసేకరణ, పునరావాస కేంద్రాల



ఏర్పాటు పనులు అదేవిధంగా ఏయంఆర్పి లో బాగంగా చేపట్టిన పెండ్లిపాకల, ఉదయ సముద్రం, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ భూ సేకరణ,పునరావాస పనులుపై అంబా భవాని, అయిటి పాముల, కాళేశ్వరం, పోగిళ్ల ఎత్తి పోతల పథకం పనుల ప్రగతి పై సుదీర్ఘంగా సమీక్షించారు. డిండి ఎత్తి పోతల పథకం సంబందించి నిర్వాసితుల పునరావాస కల్పనకు పిడి నోటిఫికేషన్ జారీ చేయాలని దేవరకొండ ఆర్డీఓను ఆదేశించారు. ఉదయ సముద్రం కెనాల్ పెగ్ మార్కింగ్ పనులు వేగవంతం చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కి సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రవి, దామోదర్ రావు, శ్రీరాములు, ఇరిగేషన్ ఈఈ లు యాదన్ కుమార్, రాములు, యల మందయ్య, శ్రీధర్ రావులు, ఈఈ బుచ్చయ్య, ఎస్డిసి యూనిట్-1 ఆఫీసర్ లీల, సూపరింటెండెంట్‌లు హేమలత, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-మునగాల

తెలుగు వారి సాంస్కృతిక సంప్రదాయలకు ప్రతీక సంక్రాంత్రి ముగ్గులని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. సోమవారం నేలమర్రి లో ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వ హించిన ముగ్గుల పోటీలను ఆమె ప్రా రంభించి మాట్లాడారు. మహిళలు వేసి న ముగ్గులు తెలుగుదనం ఉత్తిపడేలా ఉన్నాయని తెలిపారు. మహిళలో వున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఐద్వా డివైఎఫ్ఐ ముగ్గుల పోటీలను నిర్వహించటం అభినందనీయమన్నా రు. మహిళలు ముగ్గుల కే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ముగ్గుల పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీ రాములు,పార్టీ మండల కార్యదర్శి చం దా చంద్రయ్య,జిల్లా కమిటీ సభ్యులు జె. నరసింహారావు,ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర మంగమ్మ,పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మామిడి గోపయ్య బట్టిపల్లి ఉపేందర్, పిఎస్ఎం జిల్లా అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు, డివైఎఫ్ఐ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు సురేంద ర్, రామాంజనేయులు, సిపిఎం పార్టీశాఖ కార్యదర్శి జీడయ్య, కోటయ్య సు ధాకర్ కవిత, సుందరయ్య, నాగమణి, పార్వతి,తదితరులు పాల్గొన్నారు.

సదరం శిబిరాన్ని సందర్శించిన సెర్ప్ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని సెర్ప్ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ విజయలక్ష్మి మంగళవారం సందర్శించారు. మానసిక వైకల్య నిర్ధారణ పరీక్ష కోసం వచ్చిన దివ్యాంగులతో మాట్లాడి సదరం వివరాలను సేకరించారు. అదేవిధంగా మానసిక వైద్యురాలు డాక్టర్ సరిత తో మాట్లాడి శిబిరం నిర్వహణ విధానాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ కాళిందిని, ఏపీడీ సరస్వతి, డిపిఎం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌కు చెందిన కాకునూరి కృష్ణ గౌడ్ లావణ్య కుమారుడు మాస్టర్ ధనుష్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఎంపిక అయ్యాడు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ నగరంలో నేడు (ఈ నెల 17న) జరగబోయే జాతీయస్థాయి పుట్బాల్ టోర్నమెంట్‌కు అండర్ 14 విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొనున్నారు. ధనుష్ వివిధ టోర్నమెంట్లలో గోవా ఇండోర్లలో పాల్గొని ప్రతిభ చాటారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యతోపాటు క్రీడలో రాణించే విద్యార్థులను ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని పలువురు కోరుతున్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కొండూరు గ్రామంలో గత కొన్ని రోజులుగా కేపీఎల్ సీజన్-3 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం నరసమ్మ మాధవరెడ్డి,ఉప సర్పంచ్ పాలకురి జంగయ్య,అడ్వకేట్ ఆకుల వెంకట్రామ్ పటేల్, అల్వాల్ రెడ్డి, సిల్వేరు కృష్ణ, బండి శేఖర్, ఎండి షరీఫ్, నడింపల్లి బిక్షపతి, ఉప్పునూతల నగేష్, సీతా మహేష్, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని ముకుందాపురం గ్రామంలో మంగళవారం డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ముఖ్యంగా మహిళలు సమాజంలో పోటీతత్వాన్ని అధిగమించడానికి వారిలోని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ స్థాయిలో ఉత్సాహకరమైన వాతావరణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా



ఇటువంటి క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో అందరిని మమేకం చేస్తూ ఉల్లాసంగా క్రీడాఉత్సవాలు నిర్వహించడం అభినంద నీయమని ఆయన అన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలను, చిన్నారులకు నిర్వహించిన స్కిప్పింగ్ పోటీలలో పాల్గొన్న చిన్నారులను ఈ సందర్భంగా అభినందిస్తూ పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి దాతల సహకారంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మొదటి బహుమతిగా వాటర్ ఫిల్టర్ రెండవ బహుమతిగా ప్రెషర్ కుక్కర్ మూడవ బహుమతిగా ఇడ్లీ పాత్రలను ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మలికంటి చంద్రశేఖర్ లెంకలపల్లి పరిపూర్ణచారి సూరయ్య శివ కొండలు సల్మాన్ శ్రీకాంత్ శ్రీనివాసచారి సంతోష్ కొండయ్యచారి నవీన్ పాల్గొన్నారు.



కబడ్డీలో విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని నాయకుని తండాలో సంక్రాంతి పండుగ , వివేకానంద జయంతి సందర్భంగా ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయి కబడ్డీ ఛాంపియన్ లీగ్-2024 నిర్వహించిన పోటీలలో ప్రథమ విజేతగా రంగుండ్ల జట్టు కు 15,016/- షీల్డ్ ,ద్వితీయ విజేతగా నాయకుని తండా జట్టుకు 12,016/- షీల్డ్, తృతీయ విజేతగా నల్లమట్టు తండా జట్టుకు 7,016/- షీల్డ్‌లను యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ బిచ్యాలు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని అలవార్చుకోవాలని అన్నారు. క్రీడాకారులు అనేక దూర ప్రాంతాల నుంచి వచ్చి వారిని ప్రతిభను గుర్తించడంలో ఇది ఒక వేదిక అని కూడా అన్నారు. విజేత పొందిన జట్లకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మేరావత్ పద్మ మోతి నాయక్,తెలుగు యువత మండల అధ్యక్షులు సపావత్ రంగా చౌహాన్,సేవా నాయక్, తులస్య, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు బాలచందర్, కార్యదర్శి రమేష్, ఎంఆర్పిబిఎస్ఎస్ ఫ్రెండ్స్ రంగా, రాయుడు, ప్రభు, హరి, రంగసాయి, శివా, నాగ, రఘు, రాజశేఖర్, రవిందర్, జీవిందర్, పాండు, మరియు క్రీడా క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆర్మీ దినోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో జాతీయ 76వ ఆర్మీ దినోత్సవంను పురస్కరించుకొని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ గుండా మధుసూదన్ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముందుగా సూర్యపేట రోడ్డులో ప్రధాన రహదారిపై ఉన్న భారత్, చైనా సరిహద్దులో జరిగిన యుద్ధంలో చనిపోయిన కల్నాల్ సంతోష్ బాబు విగ్రహానికి, కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు, మాజీ సైనికులు మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ గుండపునేని నాగేశ్వరరావు, వీరనారి శారద, జగనీ ప్రసాద్, నెమ్మాది రామారావు, సేకు శ్రీనివాసరావు, చల్లా లక్ష్మీనరసయ్య సతీష్, బెలిదే భరత్ కుమార్, హనుమంతరావు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చండూరు

స్థానిక పాత గాంధీజీ విద్యాసంస్థల ప్రాంగణంలో 2010-11 బ్యాచ్ గల పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఒకరికి ఒకరు పరిచయం చేసుకుంటూ పలకరించుకున్నారు. ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల అధినేత, ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాస్, కోడి అరుణ, సరికొండ వెంకన్న, పాలకూరి శీను,షేక్ మజీద్, గంట విజయ్, బోడ శ్రీను, పాలకురి కిరణ్, కొరివి వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల టౌన్

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలను మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామంలో నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి దేశాపాక రాజ్ కుమార్, చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, చిట్యాల మునిసిపల్ అధ్యక్షులు అవిరెండి ప్రశాంత్, మల్లేష్, వినయ్ బిఎస్‌పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ సంస్కృతికి ముగ్గులు ప్రతీక

జెర్రిపోతుల ధనుంజయ గౌడ్

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ సంస్కృతికి ముగ్గుల ప్రతీక అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలకు ఆర్థిక సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ తోటకూరి వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చెనగోని నందు, ఎం జంగయ్య మాట్లాడారు. అనంతరం ఈ ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ తోటకూరి వెంకన్న, చెనగోని నందు, ఎం జంగయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి టి యమునా, ద్వితీయ బహుమతి సాగర్ల సరిత, తృతీయ బహుమతివీణ, నాలుగో బహుమతి, సైదమ్మ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల నాయకురాలు గౌసియాబేగం, పుష్ప, ఎం నవ్య, గౌతమి, దీపిక, మౌనిక, సరస్వతి, నాగమణి పాల్గొన్నారు.

'సంప్రదాయాలను పరిరక్షించాలి'

నవతెలంగాణ-కట్టంగూర్

సంస్కృతి, సంప్రదాయలకు పుట్టినిల్లుయిన భారతదేశంలో పురాతన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే లక్ష్యంతో శ్రీరామ సేవాసమితి పనిచేస్తుందని ఆ సంస్థ అధ్యక్షుడు మూడుదుడ్ల సాయినాథ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు సంస్థ అధ్యక్షుని తల్లిదండ్రులైన మూడుదుడ్ల ఆంజనేయులు కళావతిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సంతోష్, పోలగాని నర్సింహ్మా, నర్సింగ్ నర్సింహ్మా మహిళలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల బాటలోనే 'వెదిరే' సోదరుల అడుగులు

- పుట్టిన ఊరి సేవకై కదిలిన వెదిరే సోదరులు
- తల్లి పూలమ్మ జ్ఞాపకార్థంతో పలు సేవా కార్యక్రమాలు
- నేటికీ ఆ కుటుంబం ఉమ్మడి కుటుంబమే

నవతెలంగాణ-మునుగోడు

ప్రస్తుత సమాజంలో ఇంటి పక్కల వారికి ఇబ్బంది ఉన్నది అంటే మనకెందుకులే అనుకుంటున్నా ఈ రోజుల్లో ఆపద వచ్చినది అని తెలిసిన వెంటనే ఆపద్భాంధవులుగా ఆదుకుంటూ అండగా ఉంటున్న వేదిరే అన్నదమ్ములు. ఆ అన్నదమ్ములు ఎవరు ..? అని అనుకుంటున్నారా అయితే వివరాల్లోకి వెళ్లాల్సిందే. మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వేదిరే మధుసూదన్ రెడ్డి పూలమ్మ అంటే గ్రామంలోని ప్రజలకు ఆ పేరు తెలియని వారు లేరు. ఆ దంపతులకు ముగ్గురు కుమారులు పెద్ద కుమారుడు శ్రీనివాస్ రెడ్డి , రెండో కుమారుడు మెగా రెడ్డి , మూడో కుమారుడు విజయేందర్ రెడ్డి తమ చిన్న వయసునుండే తమ తల్లిదండ్రులు గ్రామ ప్రజలకు చేసే సేవా కార్యక్రమాలను చూసి తము కూడా పుట్టిన ఊరికి సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో తమ తల్లి పూలమ్మ జ్ఞాపకార్థంతో గ్రామంలో ఏ ఇంటికి ఆపద వచ్చిన విషయం వేదిరే కుటుంబానికి వెళితే చాలు సహాయం చేయడంతో పాటు విద్య , వైద్య ఖర్చులకు ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అన్నదమ్ములు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. గత ఎడాది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయంగా సాగిన మునుగోడు ఉప ఎన్నికలలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వేదిరే కుటుంబానికి దగ్గరి బంధువు కావడంతో రేవంత్ రెడ్డి దినసరి కార్యాచరణ ఈ వేదిరే ఇంటి వద్ద నుండే కొనసాగడంతో కొంపెల్లి గ్రామానికి మంచి రోజులు వచ్చాయనే గుసగుస మండల వ్యాప్తంగా కొనసాగుతోంది.

కొంపల్లి గ్రామంలో గత పది సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేదిరే సోదరులు..

ఢిల్లీకి రాజులైన తల్లికి కొడుకులే అన్న చందంగా ఎంత గొప్పగా ఎదిగామన్నది కాదు పుట్టిన ఊరికి ఏమి చేశామన్నదే ముఖ్యమని భావించి తమ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న వేదిరే కుటుంబం దృష్టికి పోయిందంటే చాలు ఆ సమస్య పరిష్కారం అవ్వడం ఖాయం అనే నమ్మకం ఆ గ్రామ ప్రజలలో ఉంది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరిగిన ఆకతాయిలను పట్టుకునేందుకు గ్రామంలో ప్రధాన రహదారుల వెంట సిసి కెమెరాల ఏర్పాటు చేశారు. మునుగోడు మండలంలోని ప్రసిద్ధిగాంచిన ఏకశిల రూపంలో వెలసిన శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో నవగ్రహాల విగ్రహాలను ఏర్పాట్లు చేశారు. ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణం 3 లక్షలకు పైన విరాళం



అందించారు. గ్రామంలో బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ను అందజేశారు. కరోనా సమయంలో ఎంతోమంది కరోనా బారిన పడి మృతి చెందిన కుటుంబాలకు, అనారోగ్య సమస్యలతో మృతి చెందిన కుటుంబాలతో పాటు ఆస్పత్రుల్లో అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆ గ్రామంలో అందరి మన్ననలు పొందుతున్నారు.

నేటికీ ఆ కుటుంబం ఉమ్మడి కుటుంబమే

ఈరోజుల్లో అన్నదమ్ములు అంటే ఏదో ఒక వివాదంతో పచ్చి గడ్డి వేస్తే బగ్గుమన్న చందంగా అన్నదమ్ముల బంధాన్ని మర్చి హత్యలు దాడులు చేసుకుంటున్న ఈ సమాజంలో ఇప్పటికీ వేదిరే మధుసూదన్ రెడ్డి పూలమ్మ ముగ్గురు కుమారులకు వివాహాలు జరిగి సంతానాలు ఉన్నా కూడా అన్నదమ్ములు విడిపోకుండా ఉమ్మడి కుటుంబంలాగా జీవిస్తూ ఒకరంటే ఒకరు గౌరవించుకుంటూ ఒకరి అభిప్రాయాలను మరొకరు తిరస్కరించకుండా ప్రజలకు సేవ చేస్తూ గ్రామంలో వేదిరే అన్నదమ్ములు ఆదర్శంగా నిలుస్తున్నారు .

మా అమ్మ జ్ఞాపకార్థం పుట్టిన ఊరికి సేవ చేయడమే మా లక్ష్యం: వేదిరే మెగారెడ్డి

చిన్న వయసు నుండే మా తల్లిదండ్రులు గ్రామంలో చేసే సేవా కార్యక్రమాలను చూసి పెరిగినాము మా తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకొని ఊరికి సేవ చేయాలనే ఆలోచనతో గ్రామంలో ఎలాంటి ఆపద ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండడమే మా లక్ష్యం.

గ్రామానికి చేస్తున్న వారి సేవలు అభినందనీయం:జీడిమెట్ల సురేష్ (వార్డ్‌సభ్యులు కొంపల్లి)

గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తూ వేదిరే శ్రీనివాస్ రెడ్డి, మెగా రెడ్డి, విజయేందర్ రెడ్డి తమ తల్లి పూలమ్మ జ్ఞాపకార్థంగా చేస్తున్న సేవలు అభినందనీయం రాబోయే కాలంలో కూడా గ్రామానికి ఆ కుటుంబం నుండి సేవా కార్యక్రమాలు నిరంతరం చేపడతారని ఆశిస్తున్నాను.

ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రతీ విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినట్లయితే తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించవచ్చని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన రాంపాటి నాగేందర్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరెట్ పొందిన సందర్భంగా ఆయనను జనయేత్రి కార్యాలయం లో శాలువ, జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీన ప్రాంతానికి చెందిన నాగేంధర్ అరకొర వసతులతో చదువుకుంటూ, ఉన్నత లక్ష్యాన్ని ఏర్పర్చుకొని దాని కొరకు ఎంతో ఇష్టం తో చదిపి దాక్టరెట్ పొందడం అభినందనీయం అని, ఈ విజయం ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శం కావాలని, తమ ఫౌండేషన్ కూడా విద్య, వైద్యం పట్ల ఎక్కవ దృష్టి పెట్టాలన్న లక్ష్యంతో ఏర్పాటు అయిందని రానున్న రోజుల్లో ఆ దిశగా ఎక్కువ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత నాగేంధర్ మాట్లాడుతూ విద్య, వైద్యం వంటివి ప్రజలకు అత్యంత అవసరం అయిన ప్రాధమ్యాలు అని వాటిని ఫౌండేషన్ ఎంపిక చేసుకొని సేవా కార్యక్రమాలు చెప్పట్టటం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజుద్దీన్, పోగుల సందీప్, యాదగిరి, అమరయ్య, ప్రవీణ్, శ్రీనివాసరెడ్డి, పాపయ్య, షాహిర్, చరణ్ సాయి, ఫహీం, ప్రవీణ్, జరినా నందిని ఫెరోజానౌసీన్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

కేఆర్ ఎస్టేట్‌లో వినియోదారుల లక్కీడ్రా ఎంపిక

- మొదటి విజేత మహేశ్వరికి యాక్టివా వాహనం
- వందమందికి కన్సోలేషన్ బహుమతులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో మొట్టమొదటిసారిగా నిర్మించిన కేఆర్ ఎస్టేట్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ కాంప్లెక్స్ లో దుకాణదారులు లక్కీ డ్రా నిర్వహించారు. గత సంవత్సరం సంక్రాంతి పండుగను ప్రారంభమైన ఈ లక్కీ డ్రా కూపన్లు సంవత్సరం పాటు కొనసాగింది. అయ్యా షాపులలో వస్తువులను కొనుగోలు చేసిన వినియోగదారులకు కూపన్లు అందించారు సుమారు రెండు లక్షల కోపంలో అందించగా మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా లక్కీ డ్రా తీశారు. మొదటి ఐదు బహుమతులను ఆ కాంప్లెక్స్ యజమాని కర్నాటి శ్రీనివాస్ చేతుల మీదుగా డ్రా తీసి విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి త్రిపురారం మండలం బాబు సాయి పేటకు చెందిన మహేశ్వరికు



యాక్టివా వాహనం రెండో బహుమతి పాలకీడు మండలం జానపాడు కు చెందిన బి దేవి కు ఏసి మూడో బహుమతి మిర్యాలగూడ చెందిన సానియా బేగం కు టీవీ నాలుగో బహుమతి పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన డి శివకు ఫ్రిడ్జ్ 5వ బహుమతి మండలంలోని టీకే తండకు చెందిన దీక్షకు కూలర్ అందజేశారు. వీటితోపాటు మరో వందమంది కి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. తమ వ్యాపార అభివృద్ధికి సహకరించిన వినియోదారులందరికీ షాపులో యజమానులు కృతజ్ఞతలు తెలిపారు.

18 ఏండ్లు నిండిన వారందర్ని ఓటరుగా నమోదు చేయాలి: ఆర్డీవో



నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని నల్లగొండ ఆర్డిఓ ఎన్.రవి సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ తహశీల్దార్లు, బూత్ లెవెల్ సూపర్వైజర్‌లతో ఓటరు నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2024 యందు కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవడానికి 22 జనవరి 2024 చివరి తేదీ అని 1 జనవరి 2024 వరకు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ యంయల్‌సికి సంబందించి ఓటర్ గా నమోదు చేసుకోవడానికి ఫామ్-18 ద్వారా అప్లై చేసుకోవడానికి 6 ఫిబ్రవరి 2024 చివరి తేదీ అని అర్హత గల గ్రాడ్యుయేఎట్ లు అందరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజికవర్గ తహశీల్దార్లు, బూత్ లెవెల్ సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డికి నివాళులర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

డీవైఎఫ్ఐ మాజీ అధ్యక్షులు, సీపీఐ(ఎం) నాయకులు జైపాల్‌రెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో మండలకేంద్రంలో ఆయన భౌతికకాయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య, పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి,సీఐటీయూ జిల్లా నాయకులు గోరిగే సోములు, కందుల హనుమంతు, డీవైఎఫ్ఐ నాయకులు భావాండ్లపల్లి సత్యం, మునుకుంట్ల లెనిన్, వెంకట్‌రెడ్డి, గోరిగే మల్లేష్, పిట్టల శీను, రాసాల రమేష్, బండ శ్రీశైలం, యాట విష్ణు పూలమాలలేసి నివాళులర్పించారు.



ఎస్టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఎస్టీయూటీఎస్ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం హైద్రాబాద్‌లో రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి రమేశ్, ఇండ్ల శ్రీనివాస్, సప్పిడి సుదర్శన్‌రెడ్డి, గోశిక గణేశ్, బకనగారి జంగయ్య పాల్గొన్నారు.



భువనగిరి మున్సిపల్ అవిశ్వాస తీర్మానం

- 23న రోజు చర్చలు సమావేశాలు ప్రణాళికలు
- పెరుగుతున్న ఆశావాహులు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీలో ఈనెల 23న అవిశ్వాస తీర్మాన సమావేశం నిర్వహించనున్నారు. ప్రస్తుత చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్యపై అవిశ్వాసం పెట్టారు. బీఆర్ఎస్‌కు చెందిన ఈ ఇరువురిపై సొంత పార్టీ వారే అవిశ్వాసానికి శ్రీకారం చుట్టారు.వీరికి తోడుగా కాంగ్రెస్,బీజేపీ కౌన్సిలర్లు సంతకాలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి కొందరికి అవసరాల మధ్య అంతర్గత సమాలోచనలు జరిగాయి.అందులో భాగంగానే నవంబర్ నెలలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు చెందిన కౌన్సిలర్లు ఇద్దరు అవిశ్వాస తీర్మానానికి ప్రణాళిక రూపొందించారు.కౌన్సిలర్లకు తమ వైపు తిప్పుకోవడానికి డబ్బులను కొందరికి అప్పచెప్పినట్లు తెలిసింది.నవంబర్ నుండి మొదలైన అవిశ్వాసం ఏటికేలకు జనవరి నెలలో మెజార్టీ కౌన్సిలర్



అందరూ పార్టీలకతీతంగా వారిపై అవిశ్వాస తీర్మానం పెడుతూ సంతకాలు చేశారు.అందులో భాగంగా ఇప్పటికే పలుమార్లు ఏ పార్టీకి ఆ పార్టీకి సంబంధించిన వారు క్యాంపు రాజకీయాలు చేశారు. హైదరాబాద్‌తో పాటు సూర్యలంక బాపట్ల బీచ్‌లకు వెళ్లారు.చైర్మెన్,వైస్‌చైర్మెన్ అవిశ్వాస తీర్మానం నిలుపుదల చేయాలని వేర్వేరుగా వారి ఇరువురు హైకోర్టు మెట్లు ఎక్కిన హైకోర్టు ఆ యొక్క అభ్యర్థులను తిరస్కరించినట్లు తెలిసింది.చైర్మెన్ పదవి కోసం బీఆర్ఎస్ నుండి అజీమ్ పోటీ పడుతుండగా కాంగ్రెస్ నుండి పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగళ్ళపల్లి శ్రీవాణి పోటీ పడుతున్నారు.

ప్రస్తుతం బీఆర్ఎస్‌కు అధిక మెజార్టీ ఉంది. దింపే వరకు వేచి చూసే కాంగ్రెస్ తిరిగి తన బలాన్ని పెంచుకొని అధికారంలోకి వచ్చేవరకు చైర్మెన్ ఎంపిక తేదీని నిలుపుదల చేయుటకు ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది.చైర్మెన్ ఎంపికయ్యే వ్యక్తి సుమారు ఒక్కో కౌన్సిలర్‌కు రూ. 5 లక్షలు ఖర్చు చేస్తేనే ఎంపికయ్యే అవకాశం ఉంది. ప్రస్తుత చైర్మెన్లు, వైస్ చైర్మన్లు రాజీనామా చేర్పిస్తారని బీఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్లు అందరూ ఏకతాటిపైకి రావాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చైర్మెన్ సీట్ కోసం పట్టుబడుతున్న కౌన్సిలర్ అజీమ్‌కు తెలిపినట్లు తెలిసింది.ఈ విషయాన్ని కౌన్సిలర్లకు తెలియజేయడంతో కౌన్సిలర్లు కూడా ఎటు తేల్చుకోలేకపోతున్నారు

అవిశ్వాస తీర్మానానికి చిక్కులు
అడ్డుగా 2019 సవరణ చట్టం
మున్సిపాలిటీ పాలకమండళ్ల
ఏర్పాటు ప్రక్రియకు బ్రేక్
న్యాయ సలహా కోసం అడ్వకేట్ జనరల్ ను సంప్రదించిన ప్రభుత్వం
కొత్త బాడీ ఎన్నికకు మరింత సమయం

రాష్ట్రంలో పలు మున్సిపాలి టీల్లో అవిశ్వాస తీర్మానాలు ప్రవేశ పెడుతున్నారు.నెగ్గిన చోట కొత్త పాలక మండలి ఎంపిక ప్రక్రియ ముందుకు సాగడం లేదు.అందుకు ప్రస్తుతం ఉన్న చట్టంలో రూల్స్ రూపొందించకపోవడమే కారణ మని అధికారులు భావిస్తున్నారు.1965 చట్టంలో పాలక మండలి ఎన్నిక నుంచి నాలుగేండ్ల వరకు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టకూడదనే నిబంధన ఉండేది. కానీ బీఆర్ఎస్ హయాంలో 2019లో మున్సిపల్ యాక్టు సవరించి అవిశ్వాసం గడువు ను మూడేండ్లకు కుదించారు. దీంతో చాలా చోట్ల స్థానిక రాజకీయ విభేదాలతో మూడేండ్లు పూర్తి కాన్యాయ **సలహా కోరిన** ప్రభుత్వం..

అవిశ్వాస తీర్మానంతో ఆర్మూర్, నల్లగొండ మున్సి పాలిటీల్లో పాలక మండలి రద్దయ్యింది.మరో 35 చోట్ల అవిశ్వాసాలు పెట్టారు. అయితే పాలక మండలి రద్దు అయిన చోట కొత్త పాలక మండలిని ఎలా ఎన్నుకోవాలి? అన్న క్లారిటీ లేదు. 2019లో సవరించిన చట్టంలో పాలక మండలి రద్దు అయితే కొత్త బాడీని ఎలా ఎంపిక చేయాలనే ప్రక్రియకు రూల్స్ తయారు చేయలేదు.అందుకని ప్రభుత్వం న్యాయ సలహా కోసం మున్సిపల్ శాఖ అడ్వకేట్ జనరల్‌ను సంప్రదించింది. 2019 చట్టం మేరకు కొత్త రూల్స్ తయారు చేయాలా? 1965 చట్టం ఉన్న ప్రకారం కొత్త ఎన్నిక ప్రక్రియను కొనసాగిం చొచ్చా? అని వివరణ కోరింది.న్యాయ శాఖ నుంచి క్లారిటీ వచ్చిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది.అప్పటి వరకు అవిశ్వాస తీర్మానాలు నెగ్గిన చోట కొత్త పాలక మండలి ఎన్నిక ప్రక్రియకు బ్రేకులు తప్పవని అధికారులు అభిప్రా యపడుతున్నారు. గత ప్రభుత్వం మున్సిపల్ చట్టం నూతనంగా నిబంధనలు పెట్టారు. మూడు సంవత్సరాల తర్వాత పలువురు సొంత పార్టీ చైర్మన్ లపై అవిశ్వాసాలు పెట్టారు.ఇది అప్పటి రూలింగ్ పార్టీకి ఇబ్బందిగా మారింది. మళ్లీ చట్టాన్ని సవరించి నాలుగేండ్లకు పొడిగించారు.దానికి గవర్నర్ ఆమోదం తెలుపకపోవడంతో పెండింగ్‌లో ఉంది.ప్రభుత్వం న్యాయసలహా కోసం మున్సిపల్ శాఖ అడ్వకేట్ జనరల్ ను సంప్రదింపులు చేయగా ప్రస్తుత ప్రభుత్వం అనుకూలంగా న్యాయసలహా వచ్చే అవకాశాలు ఉన్నాయి.



వెండిపుష్పాలు బహూకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహా వేణుగోపాలస్వామి దేవస్థానానికి బంగారు పూతతో చేయించిన 108 వెండి పుష్పాలను చేకూరి లింగయ్య, ధర్మపత్ని కనకమ్మలు సోమవారం దేవస్థానానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ కార్యనిర్వాహణ అధికారి ఎంపీ లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మెన్‌గండు సైదులు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది, చీకూరి గోవిందరావు, చీకూరి రామచంద్రయ్య, మిర్యాల మంగమ్మ పాల్గొన్నారు.

కోలాహలంగా ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని యాతవాకిళ్లలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా కోలాహలంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో అనేకమంది యువతులు,మహిళలు పాల్గొని తమ,తమ నైపుణ్యంతో ముగ్గులు వేశారు.సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోలాహలంలక్ష్మీనరసింహరాజు,మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు,వెంకన్నకుర్రి కాశయ్య, బైరు శ్రీను,కోలాహలం శ్రీనివాసరాజు, కోలాహలం పున్న రాజు తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించిన ఐఏఎస్ అధికారిణి

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రసిద్ధ బౌద్ధక్షేత్రాన్ని మంగళ వారం ఐఏఎస్ అధికారిని భారతి హోళికేరి సందర్శించారు.ఈ సందర్భంగా గుట్టపై ఉన్న దమ్మచక్రా స్థూపాన్ని విహార గదులను మంటపాలను పరిశీలించారు. అనంతరం మ్యూజియంలో ఉన్న శిలాసంపదలను పరిశీలించి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువైన బౌద్ధ సంపద ఫణిగిరి క్షేత్రంలో లభించడం సంతోషకరమైన విషయ మన్నారు. ఆమె వెంట ఆర్కియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్లు మల్లునాయక్ సాగర్ డిప్యూటీ డైరెక్టర్లులు రాములు నాగరాజు పద్మనాభం, సర్పంచ్ గట్టు నర్సింహారావు, గ్రామస్తులు జంపాల రాజేష్,పులిగిల్ల వీరమల్లు,వీరేందర్, బౌద్ధ క్షేత్ర సిబ్బంది గట్టు వీరయ్య, సోమారపు యాకయ్య, చిలుకూరి కార్తీక్ తదితరులు ఉన్నారు.





క్రీడలతో మానసికోల్లాసం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడడానికి దోహదపడతాయని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-3 విజేతలకు బహుమతులు అందజేశారు. పుట్టపాక లయన్స్ వారికి ప్రథమ బహుమతి, సెకండ్ బహుమతి,గుజ్జ చెన్నకేశవ స్వామి టీం కు ద్వితీయ బహుమతి ఇరుజట్లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ స్పాన్సర్లు ముద్దంగుల నరసింహ,ఉప్పల లింగస్వామి నాతోపాటు ఎంపీపీ గుత్తా ఉమా,ఉప సర్పంచ్ ఉప్పరగొని సంజీవ, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ్, నారాయణపురం మాజీ ఎంపీపీ బుజ్జి, కాంగ్రెస్ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, నారాయణపురం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దీప ప్రవీణ్ రెడ్డి, నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి,అంతటి ధనరాజ్‌గౌడ్, నారాయణపురం మాజీ సర్పంచ్ కొంగ్రెడ్డి నరసింహ, బీఆర్ఎస్ నాయకులు నీల లింగస్వామి గౌడ్, కొండగిరి గౌడ్, స్ఫూర్తి కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్ , కరెంటుటోతు భిక్షపతినాయక్, కుక్కలనర్సింహ,మమదాబాద్ సర్పంచ్ సునీత ప్రముఖరెడ్డి ,నారాయణపురం మాజీ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ల కరెంటోతుశ్రీనునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, సర్వేల్ మాజీ సర్పంచ్ మాన్పాటి సతీష్, ఉప్పల రాజయ్య, అంద యాదయ్య, జక్కలి యాదయ్య, చిలువేరు బుగ్గ రాములు, ఉప్పల శ్రీనివాస్, మరియు ఆర్గనైజర్లు, క్రీడాకారులు, విలేకరులు, గ్రామ మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెరిక వసతిగృహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఖైరతాబాద్‌లోని పెరిక వసతి గృహంలో కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పెరిక హాస్టల్స్ రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున అన్నారు. మంగళవారం పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు నివాసంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఖైరతాబాద్ పెరిక హాస్టల్‌లో పెరిక విద్యార్థులతో పాటు ఇతర బీసీ విద్యార్థులకు 10 శాతం సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతిభ కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్,సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాలకు చెందిన విద్యార్థులతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు హాస్టల్లో ఉచితవసతి, భోజనంతో పాటు నిష్ణాతులైన అధ్యాపకులచే ఉచిత కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. తాను అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక విద్యార్థులకు భోజనం కల్పించడంతో పాటు అడ్మిషన్ల సంఖ్య పెంచడంతో పాటు కోటి రూపాయలు ఖర్చు చేసి హాస్టల్‌లో సకల వసతులు కల్పించామని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, పాయిలి కోటేశ్వరరావు, పెరిక హాస్టల్ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, తీపిరిశెట్టి రాజు, ఈదుల కృష్ణయ్య, గుండా గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.





స్వేరోస్ జిల్లా అధ్యక్షునిగా యలమర్తి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన ఎలమర్తి వెంకటేశ్వర్లు స్వేరోస్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు. స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలక బత్తిని వీరన్న స్వేరో పాల్గొని మాట్లాడారు.అక్షరం ఆరోగ్యం ఆర్థికం అనే నినాదంతో ఏర్పాటైన స్వేరోస్ నెట్‌వర్క్ ఎంతోమంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూనే ఉందని దానిని మరింత స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.అధ్యక్షునిగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ స్వేరో సంస్థ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నర్సయ్య,జాయింట్ సెక్రెటరీ కిరణ్ స్వేరో, రవి స్వేరో, నాగార్జునస్వేరో, పుల్లయ్య స్వేరో, నిర్మలస్వేరో, లక్ష్మణ్ స్వేం, మధుకర్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.



వడాయిగూడెం గ్రామంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామంలో మంగళవారం రోజు కనుమ పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , ఎంపిటిసి రాంపల్లి కృష్ణ గౌడ్ సారథ్యంలో గ్రామ బొడ్రాయి సెంటర్లో సర్పంచ్ మనీష్ గౌడ్ నేతృత్వంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గ్రామ మహిళలు సుమారు 120 మంది మహిళలు ముగ్గులు వేశారు. ఇందులో భాగంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రథమ , ద్వితీయ , తృతీయ బహుమతులతో పాటు ప్రెషర్ కుక్కర్లు , ముత్యాల హారాలు , స్మార్ట్ గడియారాలతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు సుమారు 500 విలువగల చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీష్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు భోగి , సంక్రాంతి , కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీలలో ప్రథమ బహుమతి 15 తులాల వెండిని రంగా శిరీష అంజమ్మ అందుకోగా , ద్వితీయ బహుమతిని కళ్లెం ప్రవళిక పది తులాల వెండిని అందుకోగా , తృతీయ బహుమతిని తాడెం సునీత ఐదు తులాల వెండిని అందుకున్నారు. బబ్బురి మమత , కోట ఉమారాణి , మచ్చ వానిలు ముత్యాల హారాల బహుమతులను అందుకున్నారు. రంగ జ్యోతి , కళ్యాణి , బబ్బూరి అన్నపూర్ణలు 12 లీటర్ల ప్రెజర్ కుక్కర్ లను అందుకున్నారు. నీల ప్రియాంక , కొత్త సత్యమ్మ భాగ్య , వల్లాల రేణుకలు స్మార్ట్ వాచీలను బహుమతులను గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈనెలతో సర్పంచుల కాలం ముగియడంతో , గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు, కో ఆప్షన్ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు సర్పంచ్ గుండు మనీష్‌గౌడ్, గుండు ముత్తయ్యగౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెంకృష్ణగౌడ్, బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్యయాదవ్, బీజేపీ గ్రామ అధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్ చేతుల మీదుగా 500 విలువగల చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్‌గౌడ్, ప్రధానకార్యదర్శి నీలా అంజనేయులు, కోశాధికారి గుండురవి, ఉత్సవకమిటీ సభ్యులు నోములనర్సింహ (సీతఓ) , మాటూరుశంకర్, పబ్బాల చిన్న , కోఆప్షన్ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , బబ్బురి పెద్ద సురేష్ గౌడ్ , రాజేంద్ర , కోట్ల చంద్రశేఖర్ (సీఎం) ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కోట సుధాకర్ , చుక్కల మల్లయ్య , కళ్లెం సాగర్ , కోట లక్ష్మయ్య, అంజయ్య, యాదయ్య , బిక్షపతి లు పాల్గొన్నారు.

వడపర్తిలో ముగ్గుల పోటీలు

- హాజరైన ఎస్సై సంతోష్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో రాజరాజేశ్వరి టెక్స్టైల్స్ శ్రీ బాలాజీ కేబుల్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ వడపర్తి గ్రామాన్ని చూస్తే చాలా గర్వంగా ఉందని, ఈ కాలమాన్ని ఆదర్శంగా తీసుకుని మిగిలిన గ్రామాలు కూడా ప్రతి సంవత్సరం ఇలాగే ముగ్గుల పోటీలు నిర్వహించాలని, వచ్చే సంవత్సరం నుంచి పోలీస్ డిపార్ట్మెంట్ తరపున కూడా ముగ్గుల పోటీలు నిర్వహిస్తానని, ఇలాంటి కార్యక్రమాలని ప్రతి సంవత్సరం నిర్వహించాలని, నిర్వహిస్తున్న శ్రీ రాజరాజేశ్వరి టెక్స్టైల్స్, శ్రీ బాలాజీ కేబుల్ నెట్వర్క్ యాజమాన్యాలను అభినందించారు. అనంతరం వడపర్తి గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించే వారిని తను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శారద ఆంజనేయులు యాదవ్ , భువనగిరి డెవలప్మెంట్ ఫోర్సు సభ్యులు మెరుగు మధు, మల్లేశం, బొమ్మ నరసయ్య, పాండాల మైసయ్య , రాజ్ కుమార్, వెంకటేశం, శ్రీశైలం, ప్రేమ్ కుమార్, ధనకోటి మహేష్, నాగరాజు , రమేష్, ఎస్కే షానుర్, చంద్రమౌళి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ

నవతెలంగాణ-చౌటుప్పల్



మహిళలు అన్ని రంగాల్లోనూ ముందండాలని సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా తెలిపారు. సంక్రాంతి సందర్భంగా మున్సిపల్‌పరిధిలోని తంగడపల్లిలోని 15వ వార్డులో ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాశ్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు.పోటీల విజేతలకు ఆయనతో పాటు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషాలు బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళల్లో దాగున్న నైపుణ్యతను ముగ్గుల ద్వారా ప్రదర్శించడం జరిగిందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను చైతన్యవంతంగా ఉండి ఎదురించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి చీకూరి ఈదయ్య బత్తుల దాసు, ఎస్ఎఫ్ఐ నాయకులు దాసరి శివ, వెంకటేశ్, శంకర్, అంతటి నరేశ్, శ్రీరాములు, గణేశ్, చరణ్‌తేజ్, రామ్‌చరణ్, చీకూరి సరిత, కేతరాజు రాధిక, ఊదరి రజిత, అంతటి నందిని, ఊదరి నవనీత పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పల్లపు దేవేందర్ ఇటీవల మృతి చెందడంతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ ఆ కుటుంబాన్ని పరామర్శించడంతో పాటు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఆయన వెంట ఉపసర్పంచ్, టెలికాం బోర్డు డైరెక్టర్ గర్దాస్ సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు సింగనబోయిన గణేష్, పెద్దగోని వెంకటేశం, పబ్బు మచ్చేందర్, మందడి గోపాల్ రెడ్డి, పలుగుల మల్లేష్, ఉల్లేకృష్ణ, పుట్టల నర్సింహ, పగుడా భారత్, నరేష్‌సాయి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.